క్లుప్తంగా

ఆకులతండాలో వైద్యశిబిరం



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఆకులతండా గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బానోత్ రాము ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును సోమవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్ హాజరై పరిశీలించారు. అనంతరం వైద్యులు పలువురిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే గ్రామాల్లో మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఏఎన్‌ఎం సరిత, ఆశ కార్యకర్త రేఖ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

నర్సంపేట రూరల్ : ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్-11 బాలబాలికల చెస్ పోటీల్లో మండలంలోని మహేశ్వరం శివారు శివాని పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి సర్టిఫికెట్లు, మెడల్స్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, పీఈటీలను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, శివాని పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కంభంపాటి ప్రతాప్, ప్రిన్సిపాల్ మొలుగూరి సురేందర్, డైరెక్టర్లు రామకృష్ణ, కిరణ్, దేవేందర్, రాహుల్, బాలాజీ, సాయి, విశ్వనాథ్‌లు అభినందించారు.

రోడ్లపై కేజ్‌వీల్స్ నడపొద్దు

గీసుకొండ : కేజ్‌వీల్స్‌తో మండల పరిధిలోని రోడ్లపై ట్రాక్టర్లు నడపొద్దని గీసుకొండ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ హెచ్చరించారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో మండల ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజ్ వీల్స్‌తో ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖ రోడ్లు దెబ్బతింటున్నాయని, నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎస్సైలు వెంకన్న, శ్వేత పాల్గొన్నారు.

సీఐని కలిసిన యువసేన ప్రతినిధులు

గీసుకొండ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ఇటీవల బదిలీపై రాగా చల్లా యువసేన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్కలు అందించారు. సీఐని కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు మంద రాజేందర్, కార్యదర్శి రంజిత్, కోశాధికారి నాగరాజు, కార్యవర్గ సభ్యులు అభిషేక్ ఉన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ



వర్ధన్నపేట : మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ సోమవారం వర్ధన్నపేటలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజన క్రైస్తవులను కొట్టి చంపడం, మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారాలు చేయడం దారుణమన్నారు. దీనిని మానవతా వాదులు అందరు ఖండించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభాకర్, భాస్కర్, జీవవృక్షం, సుధాకర్‌రావు, సుమన్‌తో పాలు పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థుల శ్రమదానం



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం జెడ్పీ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు 'పునీత్ సాగర్ అభియాన్'లో భాగంగా గ్రామంలోని తాళ్ళ చెరువు వద్ద శ్రమదానం చేశారు. హెచ్‌ఎం సుజాత, ఎన్‌సీసీ చీఫ్ ఆఫీసర్ బి. రవీందర్, బీఆర్‌ఎస్ నాయకులు సుంకరి శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు బ్యాండ్ సెట్ అందజేత

ధర్మారం జెడ్పీ పాఠశాలకు ఇన్నర్‌వీల్ క్లబ్ మెంబర్ బి.విశాల తన జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం బ్యాండ్ సెట్‌ను అందించారు. క్లబ్ ఫౌండర్ మెంబర్ నేరెల్ల శోభావతి, అధ్యక్షురాలు నేరేళ్ళ శ్రీలత, కార్యదర్శి లావణ్య, డాక్టర్ కస్తూరి ప్రమీల, కవయిత్రి నెలుట్ల రమాదేవి పాల్గొన్నారు.

పరామర్శ

నర్సంపేట : నర్సంపేటకు చెందిన కొంకీస నర్సమ్మ సోమవారం మృతి చెందింది. కాగా నర్సమ్మ మృతదేహంపై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపగాని వెంకన్న, సొల్తి సారయ్య గౌడ్, రాజేశ్వర్, మద్దెల సాంబయ్య, కందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధే బీఆర్‌ఎస్ ధ్యేయం



నర్సంపేట: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది



సంగెం: పోచమ్మతండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వ పరిపాలన కొనసాగుతోందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోచమ్మతండాలో రూ.20లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, రూ.53.60లక్షలతో పోచమ్మతండా మహారాజ్‌తండా, జారుబండ తండా, బోరింగ్ తండాల్లో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం తండాలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. పట్టణాలు, గ్రామాలతో పాటుగా ప్రతి తండాకు గోదావరి నీటిని మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్నామని గుర్తు చేశారు. గత పాలకులు తండాలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ చొరవతో రూ.10.20కోట్లతో తండాలకు అనుసంధానంగా ఉండే రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ గుగులోత్ రమాదేవి, ఎంపీటీసీ వీరమ్మ, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపీఓ కొమురయ్య, పీఆర్ డీఈ జ్ఞానేశ్వర్, ఏఈ రమేష్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలను అనుసరిస్తున్నాయి

గీసుకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను దేశంలోని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని తన నివాసంలో బీఆర్‌ఎస్ మండల నాయకుడు రడం భరత్, వైస్ ఎంపీపీ రడం శ్రావ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సర్పంచ్‌లు అంకతి నాగేశ్వర్‌రావు, గాజర్ల గోపి, ఎంపీటీసీలు వీరారావు, రజిత, కోటి, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, మర్రెడ్డి, మోతిలాల్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

నర్సంపేట : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతో మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపురం మండలంలోని రాంగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట, చెన్నారావుపేట కాలనీకి చెందిన 70మంది కాంగ్రెస్ కుటుంబాలు, లింగగిరి, లింగాపురం గ్రామాలకు చెందిన 40కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్, ఆర్‌ఎస్‌ఎస్ కన్వీనర్లు, ఎంపీటీసీ, సర్పంచ్, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఆర్‌ఎంపీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు

చెన్నారావుపేట : తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని సెకండ్ ఏఎన్‌ఎంలు సుధారాణి, లలిత ఉన్నారు. ఈ మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించారు. ఈనెల 16 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే విధులను బహిష్కరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంజుల, కాంతి, పుష్పలత, కవిత, స్వేత, లలిత, పుష్పలీల, రాజకుమారి ఉన్నారు.

డీఎంహెచ్‌ఓకు వినతి

గీసుకొండ : రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ కింద పనిచేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంల సర్వీసులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ స్టేట్ ఎన్‌హెచ్‌ఎం సెకండ్ ఏఎన్‌ఎంల యూనియన్(ఏఐటీయూసీ అనుబంధ సంఘం) నాయకులు సోమవారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె. వెంకటరమణకు వినతిపత్రం సమర్పించారు. గన్నారపు రమేశ్ రజిత, లలిత పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



వర్ధన్నపేట: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వర్ధన్నపేట : వర్ధన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.14.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కాగా సోమవారం వాటికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని ప్రిన్సిపాల్‌కు ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అరూరి రమేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణ, వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, చొప్పరి సోమలక్ష్మి, తూల్ల కుమారస్వామి, శ్రీనివాస్, కౌన్సిలర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నర్సంపేట రూరల్ : మండలంలోని ఇటుకాలపల్లి గ్రామం నుంచి దబ్బీర్‌పేటకు వెళ్లే రోడ్డు పూర్తిగా కంకర తేలి ఉంది. దీంతో ఆ రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని నర్సంపే ట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రూ.1.25కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. దీంతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇటుకాలపల్లి బీఆర్‌ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.

పాఠశాల రుణం తీర్చుకుంటా..



షూ, టై, బెల్ట్‌లు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : చదువుకున్న పాఠశాల, గ్రామం రుణం తీర్చుకునేందుకే అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఎస్‌ఆర్‌ఆర్ ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఎల్‌ఎల్‌డీ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మైలారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1వ నుంచి 10 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ.లక్ష విలువ చేసే షూ, బెల్ట్‌లు, టైలు, గుర్తింపు కార్డులను అందించారు. సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, పరుపాటి యాదవరెడ్డి, బిల్ల సుధీర్‌రెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎం అనుమాస్ వేణు, ఎస్‌ఎంసీ చైర్మన్ భిక్షపతి, కిరణ్‌కుమార్‌రెడ్డి, నంది అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని జెడ్పీఎస్‌ఎస్ విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఎం.సురేఖ టై, బెల్టులను ఉచితంగా అందజేశారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయుడు ఎండి.జలీల్ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీటీసీలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, ఉపసర్పంచ్ రంగు జనార్దన్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని కాపులకనిపర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో సోమవారం బ్యాగులు, షూలు అందజేశారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



వర్ధన్నపేట: పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట రూరల్: పోలీస్‌స్టేషన్‌లో నాయకులు



పర్వతగిరి: దేవేందర్‌రావును హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు



ఖానాపురం: పోలీసుల అదుపులో నాయకులు

నర్సంపేట రూరల్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం ముట్టడికి తరలకుండా ముందస్తు అరెస్టు చేయడం బాధకరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి మాదాసి రవి అన్నారు.సోమవారం 12మంది కాంగ్రెస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయకులు వంశీకృష్ణ, చిప్ప నాగ, వెంకటేశ్వర్లు, ములకల మనీష్, రమేష్, గిరగాని రమేష్, డిష్ బాబా, రామగోని శ్రీనివాస్, పెద్దపల్లి శ్రీనివాస్, దేశిసాయి, కుమార్ అన్నారు.

పర్వతగిరి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించ తలపెట్టగా తెల్లవారు జామున పోలీసులు హౌజ్ అరెస్ట్ చేయడం బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించి ధర్నా చేసేందుకు ప్రజాస్వామ్యయుతంగా సిద్ధమవుతుండగా అక్రమంగా హౌజ్ అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులను పోలీసులతో ముందస్తు అరెస్టులు చేసి భయాందోళనకు గురి చేయడం విచారకరం అన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

ఖానాపురం : ముంపు బాధితులకు సాయం చేయడంలో నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా తలపెట్టిన జీడబ్ల్యూఎంసీ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబులతో పాటు తదితరులను స్టేషన్‌కు తరలించి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వరంగల్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బాధిత ప్రజలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీని అడ్డుకోవడం బాధాకరం అన్నారు.ముఖేష్, ముస్తఫా, సాగర్‌రావు, బ్రహ్మచారి ఉన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

వర్ధన్నపేట : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయాల ముట్టడి పిలుపులో భాగంగా ఆదివారం రాత్రి వర్ధన్నపేట పోలీసులు తమను అక్రమంగా అరెస్టు చేశారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు, సమస్యల పరిష్కారానికి తాము శాంతియుతంగా నిరసన తెలిపేందుకు సిద్ధమైతే తమను పోలీసులు ఆదివారం అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని అన్నారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిదురాల కుమారస్వామి, నాను నాయక్, కొండేటి బాలకృష్ణ ఉన్నారు.

గీసుకొండలో..

గీసుకొండ : మండలంలోని పలువురు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులను గీసుకొండ పోలీసులు సోమవారం ఉదయం అరెస్టు చేశారు. జీడబ్ల్యూఎంసీ కార్యాలయ ముట్టడి, ధర్నాకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తుగా వారిని అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. అరెస్ట్ అయినవారిలో ఎంపీపీ బీమగాని సౌజన్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, జిల్లా నాయకుడు చాడ కొమురారెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ నాయకుడు చెరుకుపల్లి సాంబరెడ్డి ఉన్నారు.

సన్మానం



గీసుకొండ : మండల కేంద్రంలో అమర జవాన్ సాంబయ్య భార్య రమాదేవిని 'మేరా మాటి.. మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా సోమవారం అధికార లాంఛనాలతో ఘనంగా సన్మానించారు. 58 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ కె.మహేందర్, వైఎం రెడ్డి, కె.ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి నూనె వేణుప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకులు డోలె చిన్ని, దుకిరి రమేశ్, నెహ్రూ యువ కేంద్రం బాధ్యులు పాల్గొన్నారు.

ఆర్‌సీఓ, ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి

నర్సంపేట : మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల రీజినల్ కో ఆర్డినేటర్ మనోహర్‌రెడ్డి, శాయంపేట మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు గుర్రం అజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గురుకుల పాఠశాల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ గురుకుల పాఠశాలో విద్యార్థులకు మెరుగైన విద్య అవకాశాలతో పాటు నాణ్యమైన భోజనం అందించడం లేదన్నారు. గతంలో ఆర్‌సీఓ మనోహర్‌రెడ్డి పనితీరు నచ్చక ఆర్‌సీఓ విధుల నుంచి తొలగించారు. కానీ మళ్లీ విధులు చేపట్టి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ వివిధ గురుకుల పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయని చెప్పినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్‌సీఓ మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపల్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐదు కేజీల కణితి తొలగింపు



వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీనపెల్లి భాగ్యలక్ష్మి గర్భసంచికి ఉన్న కణితిని సోమవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు విజయవంతంగా తొలగించారు. సీనపెల్లి భాగ్యలక్ష్మి గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపుతోంది. వరంగల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోగా ఆమె కడుపులోని గర్భసంచికి కణితి ఉన్నట్లుగా గుర్తించారు. శస్త్ర చికిత్స ద్వారా కణితిని తొలగించాలని, ఇందుకు రూ.లక్షకు పైగా ఖర్చు అవుతోందని అక్కడి వైద్యులు తెలిపారు. దీంతో అంత ఖర్చు భరించలేని స్థితిలో కడుపు నొప్పి విపరీతంగా రావడంతో వర్ధన్నపేట ఆస్పత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుంది. శనివారం ఆమెకు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి సోమవారం సర్జన్ డాక్టర్ సోమశేఖర్, అనస్థిషియా డాక్టర్ రాజ్‌కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నర్సింహస్వామి ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స నిర్వహించి గర్భసంచికి ఉన్న ఐదు కేజీల కణితిని తొలగించారు. స్టాఫ్‌నర్స్ సుమలత, అసిస్టెంట్ వినయ్, శంకర్, భాస్కర్, నయీమ్, నాగమణి, వినోద ఉన్నారు.

సంస్కృతీ, సంప్రదాయాలపై అవగాహన



నెక్కొండ : మండల కేంద్రంలో బోనాలను పురస్కరించుకొని సోమవారం సెయింట్ థెరిసా పాఠశాల విద్యార్థులు బోనమెత్తారు. కాగా విద్యార్థులు బోనాలతోపాటు శివమూగే శివసత్తులు, పోతరాజు వేషధారణలతో గ్రామ పురవీధుల్లో కోలాటం ఆడారు. విద్యార్థి దశ నుంచి తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని ప్రిన్సిపాల్ చల్లా యాకుబ్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా మమతారెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, దేవేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, సుధాకర్, లావణ్య, రమ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



రాయపర్తి : మండలంలోని సన్నూరు గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా నాయకుడు కుందూరు విక్రమ్‌రెడ్డి, చిన్నపాక ఎల్లయ్య తెలిపారు. అధ్యక్షుడిగా తాండాల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా రూపిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అలువాల యాకయ్య, ఆబోతు గుంషావళి, యువజన విభాగం అధ్యక్షుడిగా చిన్నపాక ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఆబోతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గద్దమీది శ్రీకాంత్, వంగాల శ్రీకాంత్‌లను ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందూరు రమేష్‌రెడ్డి, తాండాల సుధాకర్, చిన్నపాక నర్సయ్య, చిన్నపాక రాజు, ఆబోతు చేరాలు, చీకటి నాగరాజు, కర్ణాకర్, చిన్నపాక వెంకటస్వామి, శ్రీరామ్, ప్రశాంత్, మహేందర్, చెరిపెల్లి ప్రభు, శ్రీధర్, పిట్టల సైదులు, నరేష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



రాజ్‌కుమార్, తహసీల్దార్



రవి, నాయబ్ తహసీల్దార్

నెక్కొండ : మండల తహసీల్దార్‌గా వేల్పుల రాజ్‌కుమార్, నాయబ్ తహసీల్దార్‌గా పల్లకొండ రవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అధికారులను రెవెన్యూ సిబ్బంది, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నర్సంపేట ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్‌గా ప్రవీణ్‌కుమార్



ప్రవీణ్‌కుమార్

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా వడ్లూరి ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నెక్కొండ మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించి సూపరింటెండెంట్‌గా బదిలీపై వచ్చారు. అనంతరం ఆయన ఎంపీడీఓ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

చెన్నారావుపేట తహసీల్దార్‌గా ఫణికుమార్



ఫణికుమార్, తహసీల్దార్

చెన్నారావుపేట : మండల తహసీల్దార్‌గా ఫణికుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. వర్ధన్నపేటలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ ఫణికుమార్ బదిలీపై చెన్నారావుపేటకు వచ్చారు.

ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్‌గా వీడీ.రెడ్డి



వెంకట్‌దాస్‌రెడ్డి

నర్సంపేట : ఆర్టీసీ నర్సంపేట డిపో సూపరింటెండెంట్‌గా ఎం.వెంకట్ దాస్ రెడ్డి పదోన్నతిపై సోమవారం డీఎం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ రీజినల్ కార్యాలయంలో పీఓ ఆఫీస్‌లో వీడీ రెడ్డి డిప్యూటీ సూపరింటెండెంట్ హోదాలో విధులు నిర్వర్తించారు. ఇక్కడ పనిచేస్తున్న సీహెచ్.రాజబాబుకు సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పిస్తూ మంచిర్యాల డిపోకు బదిలీ చేశారు.

పర్వతగిరి తహసీల్దార్‌గా వెంకటస్వామి



వెంకటస్వామి

పర్వతగిరి : మండల తహసీల్దార్‌గా వెంకటస్వామి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కాగా, తహసీల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.